క్లుప్తంగా

జేసీ చాంబర్‌ను ప్రారంభించిన కలెక్టర్



చిలకలపూడి(మచిలీపట్నం): ఇటీవల ఆధునికీకరించిన జాయింట్ కలెక్టర్ చాంబర్‌ను కలెక్టర్ పి.రంజిత్‌బాషా గురువారం ప్రారంభించారు. రూ.15లక్షలతో ఈ చాంబర్ నిర్మాణ పనులను పూర్తి చేశారు. అనంతరం చాంబర్‌ను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేసీ అపరాజితసింగ్, డీఆర్వో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు వస్త్రాల పంపిణీ

అవనిగడ్డ: స్థానిక కర్షక పరిషత్ ఆటో వర్కర్స్ యూనియన్‌కు చెందిన ఆటో కార్మికులకు శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యాంకిశోర్‌నాయుడు యూనిఫాం షర్ట్ బిట్లను పంపిణీ చేశారు. వంతెన సెంటర్ వద్ద యూనియన్ జెండా దిమ్మె వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో 65 మంది ఆటో డ్రైవర్లకు వీటిని అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరరాఘవులు, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి రమేష్, కేశన గణేష్ పాల్గొన్నారు.

రాజ్యాంగం పుస్తకాల పంపిణీ

పెడన: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం పుస్తకాలను పెడన పట్టణ అంబేడ్కర్ యువజన సంఘ నాయకులు అందజేశారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు ప్రాంతాల్లోని భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మధుసూదనరావు చేతుల మీదుగా పలువురికి రాజ్యాంగం పుస్తకాలను అందజేశారు. సంఘ నాయకులు 9వ వార్డు కౌన్సిలర్ గరికిముక్కు చంద్రబాబు, బొడ్డు మామిళ్ల, కోడూరు వాసు, బొడ్డు రవి, విజ్జి విజయకుమారి, రాంబాబు, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఐక్యతాభావాన్ని పెంపొందించుకోవాలి

చిలకలపూడి(మచిలీపట్నం): కుల, మతాలకు అతీతంగా ప్రజల్లో ఐక్యతభావాన్ని పెంపొందించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు అన్నారు. జెడ్పీ సమావేశపుహాలులో గురువారం జాతీయ సమైక్యతభావనపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ దేశంలో భిన్నత్వంలో ఏకత్వం అన్ని ప్రాంతాల్లో కనపడుతుందని, భిన్నమైన మన దేశానికి జాతీయ సమైక్యత స్ఫూర్తి విశిష్టమైన లక్షణం అన్నారు. విశ్రాంత చరిత్ర ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జాతిని సంపన్నంగా, శక్తివంతంగా చేయగలిగేది మనుషులేనన్నారు. జెడ్పీ సీఈఓ జి.శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్, డీఎల్‌డీఓ సుబ్బారావు, జెడ్పీ సూపరింటెండెంట్ దారపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

గూడూరు: వసంత పంచమి సందర్భంగా గూడూరు మండలం కంకటావ మెయిన్ పాఠశాల్లో గురువారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం జి.నవీన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుటుంబరావు, సర్పంచ్ మోహనరావు, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూపారాణి చిన్నారులతో అక్షరాలు దిద్దించారు.

నేడు దిశా కమిటీ సమావేశం

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశా) బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీ కార్యాలయ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఉభయ జిల్లాలకు చెందిన కలెక్టర్లు రంజిత్‌బాషా, ఢిల్లీరావు, ప్రసన్న వెంకటేష్, విజయవాడ, ఏలూరు పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

పెడన: తనను పెళ్లిచేసుకుంటానని చెప్పి మోసం చేయడంతో ఓ యువతి మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై పెడన పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని గాయంపాడుకు చెందిన దాసి దివ్యశ్రీ(23)కి 2017లో వివాహమైంది. భర్తకు గుండెజబ్బు ఉన్నట్లు తెలిసి వివాహమైన ఆరు నెలలకు విడాకులు తీసుకుంది. అనంతరం గాయంపాడులోని చిన్నం కిషోర్‌తో ప్రేమలో పడడంతో లోబరుచుకున్నాడు. పెళ్లి చేసుకోవాలని దివ్యశ్రీ ఒత్తిడి చేయడంతో పాటు పెద్దల సమక్షంలో చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మనస్థాపానికి గురైన దివ్యశ్రీ ఈ నెల 24న పురుగుల మందు తాగింది. బంధువులు ఆమెను మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మచిలీపట్నం అవుట్ పోలీసులకు దివ్యశ్రీ ఇచ్చిన ఫిర్యాదుపై కిషోర్‌పై పెడన పోలీస్ స్టేషన్‌లో రేప్ కేసు కట్టినట్లు పోలీసులు తెలిపారు. సీఐ ప్రసన్నవీరయ్యగౌడ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్సై

చల్లపల్లి: చల్లపల్లి ఎస్సైగా సీహెచ్ చినబాబు గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తొలుత ఏఎస్‌ఐలు లక్ష్మణరాజు, సయ్యద్ ఇక్రం, సిబ్బంది స్వాగతం పలికారు.

మువ్వన్నెల రెపరెపలు

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాలతోపాటు వివిధ ప్రైవేటు సంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తదితర దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పలుచోట్ల స్వీట్లు పంపిణీ చేశారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నం నియోజకవర్గంలో గణతంత్ర దినోత్సవాన్ని వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. నగర ప్రధాన కూడలైన కోనేరు సెంటర్ స్థూపం వద్ద మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. నగర కమిషనర్ సీహెచ్ చంద్రయ్య, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, ప్రభుత్వ ప్లీడర్ కొక్కొలిగడ్డ శరత్ కుమార్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీకాకోళపు రేణుకారాణి పాల్గొన్నారు. మునిసిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ చంద్రయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. మేయర్ వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్‌లు బందెల కవితాథామస్‌నోబుల్, లంకా సూరిబాబు, అసిస్టెంట్ కమిషనర్ అనూష పాల్గొన్నారు. నగరంలోని హిందూ కళాశాల ఆవరణలో హిందూ విద్యా సంస్థల విద్యార్థులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆ సంస్థ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, సంస్థ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డీజీ శాస్త్రి పాల్గొన్నారు. స్పెషల్ సబ్‌జైలులో జిల్లా లీగల్‌సెల్ అథారిటీ న్యాయమూర్తి కెవీ రామకృష్ణయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. జైలు సూపరింటెండెంట్ పి రమేష్, బార్ అసోసియేషన్ కార్యదర్శి చీలి ముసలయ్య పాల్గొన్నారు. కృష్ణా యూనివర్సిటీలో జాతీయ జెండాను వైస్ చాన్సలర్ కె రామ్మోహనరావు ఆవిష్కరించారు. అనంతరం యూనివర్సిటీ ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల విద్యార్థుల గౌరవవందనాన్ని వైస్‌చాన్సలర్ స్వీకరించారు.

పెడనలో..

పెడన: పెడన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే జోగి రమేష్ ఆదేశాలతో పట్టణ అధ్యక్షుడు బండారు మలికార్జునరావు ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు పి.మధుసూదనరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీ చంద్రశేఖర్, శివకుమార్, ఆర్ఐ మణికుమార్ పాల్గొన్నారు.

- మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ సుబ్బారావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అంజయ్య జెండాను ఆవిష్కరించారు.
- పెడన మార్కెట్‌యార్డులో కమిటీ చైర్‌పర్సన్ గరికిపాటి చారుమతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు వెంకటరామానాయుడు పాల్గొన్నారు.
- 16వ వార్డులోని మాజీ సైనికుల సంక్షేమ సంఘ కార్యాలయం వద్ద మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అవనిగడ్డలో..

అవనిగడ్డ: దివిసీమలోని పలు ప్రాంతాల్లో గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం, మండల పరిషత్, పంచాయతీ, దివి మార్కెట్ కమిటీ కార్యాలయం, జెడ్పీహైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేడ్కర్, గాంధీజీ చిత్రపటాలకు ఎమ్మెల్యే సింహాద్రి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీక్షేత్రంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తులు కె విజయకల్యాణ్, ఎల్ గోపీనాథ్, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ మహబూబ్‌బాషా జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ, సర్పంచ్ ఉమా, ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు పిచ్చేశ్వరరావు, కిరణ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్‌నజీర్ పాల్గొన్నారు.

నాగాయలంకలో..

నాగాయలంక: నాగాయలంక ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాసవీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో ఔషధాల వ్యాపారవేత్త చిట్టా హరేరామ్, కన్యకాపరమేశ్వరీ ఆలయం చైర్మన్ చిట్టా సాంబశివరావు జాతీయ జెండా ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భోగాది రాఘవరాణి జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జాలాది విమలకుమారి జాతీయ జెండాను ఎగురవేశారు.

బంటుమిల్లిలో..

బంటుమిల్లి: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీఓ జె. స్వర్ణభారతి, మండల రెవెన్యూకార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణమూర్తి, జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి ఈ.సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి వి. చినబాబు, ఎంపీటీసీలు, న్యాయవాదులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కృత్తివెన్నులో..

కృత్తివెన్ను: ఎంపీడీఓ పిచ్చిబాబు, తహసీల్దార్ రామకోటేశ్వరరావులు వారి కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు రత్నకుమారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు గణతంత్రవేడుకల్లో పాల్గొన్నారు.



అవనిగడ్డలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి



నాగాయలంక మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఎంపీపీ రాఘవరాణి

కోడూరులో..

కోడూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగరేవతి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ షేక్ లతీఫ్‌పాషా, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ టి.వి.ఎం.రామదాసు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై రాజేంద్రప్రసాద్, పాలకాయతిప్ప మెరైన్ పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ పవన్‌కిషోర్, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ నాగేశ్వరరావు జాతీయ పతాకాలను అవిష్కరించారు. పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాల వద్ద కార్యదర్శులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, సర్పంచ్‌లు వెన్నా షైనీ, పావని, కొక్కిలిగడ్డ భీక్షాలు, శేషుబాబు, నాంచారయ్య, పాల్గొన్నారు. నరసింహపురం రహదారిలోని పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాల వద్ద వాసవీ కపుల్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో..

కోనేరుసెంటర్: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పి.జాషువా జాతీయజెండాను ఎగురవేశారు. అడిషనల్ ఎస్పీ రామాంజనేయులు, ఏఆర్ ఏఎస్పీ ప్రసాద్, బందరు డీఎస్పీ మాసూంబాషా, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. డీటీసీలో అడిషనల్ ఎస్పీ ఎస్.వెంకటరామాంజనేయులు జాతీయజెండాను ఎగురవేశారు. సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. డీఎస్పీ రమేష్ పాల్గొన్నారు. బందరు సబ్‌జైలులో జిల్లా లీగల్‌సెల్ అథారిటీ న్యాయమూర్తి కేవీ రామకృష్ణయ్య జాతీయజెండాను ఎగురవేశారు. ఖైదీలు, సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. జైలు సూపరింటెండెంట్ రమేష్, బార్ అసోసియేషన్ కార్యదర్శి ముసలయ్య పాల్గొన్నారు.

మోపిదేవిలో..

మోపిదేవి: మండలంలోని పెదకళ్లేపల్లి పీఏసీఎస్ వద్ద చైర్ పర్సన్ అరజా లక్ష్మీతులసీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెదప్రోలు జెడ్పీ పాఠశాలకు ఏలేశ్వరపు సత్యనారాయణ వదిన ఏలేశ్వరపు బాలా త్రిపుర సుందరి ఆర్థిక సాయంతో కంప్యూటర్, స్కానర్, మైక్ సెట్‌తో పాటు గత సంవత్సరం పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ఒక్కొక్క విద్యార్థికి రూ. 2 వేలు చొప్పున మొత్తం రూ. 85 వేలు ఖరీదు చేసే వస్తువులు అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నవీన్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. మోపిదేవి గురుకుల పాఠశాల విద్యార్థులు మచిలీపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రవి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పద్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జునరావు, ఎంపీపీ దుర్గావాణి, సర్పంచ్ మేరీరాణి పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ డి.సుబ్బారావు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు బి.వి.ప్రసాద్ జాతీయ పతాకాన్ని గురువారం ఆవిష్కరించారు. జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం డి.పుష్పలత ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యుడు సురేష్ రంగబాబు, ఎంపీపీ సంగా మధుసూదనరావు, గూడూరు పీఏసీఎస్ చైర్మన్ తలుపుల వెంకట కృష్ణారావు, సర్పంచ్ సులోచనారాణి జెండా వందనం సమర్పించారు. విద్యాకమిటీ చైర్మన్ వాసు, గూడూరు సీహెచ్‌సీ డైరెక్టర్లు త్రినాథ్, సలీమ్, వైఎస్సార్ సీపీ నాయకుడు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



కృష్ణా యూనివర్సిటీ వద్ద జాతీయజెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న వీసీ రామ్మోహనరావు



అవనిగడ్డ కోర్టు ప్రాంగణంలో జెండా ఆవిష్కరణలో న్యాయమూర్తులు విజయకల్యాణ్, గోపీనాథ్



కృత్తివెన్నులో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

చల్లపల్లిలో..

చల్లపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ విజయ రాధిక, జెడ్పీటీసీ సభ్యురాలు కల్యాణి, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ, పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు జెండా వందనం సమర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ సాయిసింధు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు.



మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడుతున్న ఎంపీడీఓ సుబ్బారావు



పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న పట్టణ అధ్యక్షుడు మల్లికార్జునరావు



బంటుమిల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ, ఎంపీపీ



కోడూరు పంచాయతీ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అధికారులు



కోనేరుసెంటర్లో గీతాలను ఆలపిస్తున్న విద్యార్థినులు చిత్రంలో మేయర్ వెంకటేశ్వరమ్మ, కమిషనర్

ఉత్తమ సేవలకు పురస్కారం



కలెక్టర్ నుంచి పురస్కారం అందుకుంటున్న గూడూరు తహసీల్దారు బి.వి.ప్రసాద్



ప్రశంసాపత్రం అందుకుంటున్న శివవిష్ణు



పురస్కారం అందుకుంటున్న ఎంపీడీఓ సుబ్బారావు



పురస్కారం అందుకుంటున్న డాక్టర్ జ్ఞానరత్న



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఐవీఎం సురేష్



సెబ్ సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్



అవార్డు అందుకుంటున్న మోపిదేవి తహసీల్దార్ నవీన్‌కుమార్



అవార్డు అందుకుంటున్న వీఆర్వో మూర్తి

మచిలీపట్నంటౌన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన నగరంలోని పలువురు ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా గురువారం గురువారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా, జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, జిల్లా ఎస్పీ పి.జాషువా, డీఆర్వో వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. నగరపాలక సంస్థ ఏఈ ఆర్‌జీ వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ అశ్వనీకుమార్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మచిలీపట్నం టిడ్కో సీఎల్‌టీసీ నాగరాజు, సర్వజన ఆస్పత్రి ప్లంబర్ శ్రీనివాసరెడ్డి, ఏపీసీ టీడీసీఎల్ మచిలీపట్నం లైన్‌మన్ జి.అనిల్‌కుమార్, ఈడేపల్లి శాఖ గ్రంథపాలకురాలు కోన వెంకటేశ్వరమ్మ ప్రశంసాపత్రాలను పొందారు.

రెడ్‌క్రాస్‌కు కలెక్టర్ ప్రశంస

నాగాయలంక: బందరులో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నాగాయలంక సబ్ బ్రాంచ్ చైర్మన్ భోగాది శివవిష్ణువర్ధన్ గురువారం కలెక్టర్ రంజిత్‌బాషా నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి అత్యధిక రక్తం యూనిట్ల సేకరించిన నేపథ్యంలో ఈ మెరిట్ సర్టిఫికెట్ స్వీకరించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ గానే కాకుండా శివవిష్ణు ఫ్రెండ్స్ సర్కిల్ పేరుతో ఆయన పలు సామాజిక సేవాకార్యక్రమాల్లో తనవంతు సాయం చేస్తున్నారు. కలెక్టర్ నుంచి మెరిట్ సర్టిఫికెట్ అందుకున్న విష్ణువర్ధన్‌ను తహసీల్దార్ జె.విమలకుమారి, జిల్లా రెడ్‌క్రాస్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు సింహాద్రి కృష్ణప్రసాద్, సంస్థ జీవిత కాల సభ్యులు లేబాక నాగేశ్వరరావు, యర్రంశెట్టి నాగ పవన్, పేర్ల వేణు అభినందించారు.

ఆర్టీసీ డీఎం, అసిస్టెంట్ మేనేజర్‌కు పురస్కారాలు

అవనిగడ్డ: స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమంతరావు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలక్ష్మీ ఉత్తమ సేవలు అందించినందుకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాషా నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. పురస్కారాలు పొందిన డీఎం, అసిస్టెంట్ మేనేజర్‌ను పలువురు ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు అభినందించారు.

గూడూరు: మండలంలో తమ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు అధికారులు అవార్డులు వరించాయి. ఎంపీడీఓ డి.సుబ్బారావు, తహసీల్దారు బి.విజయప్రసాద్, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె.జ్ఞానరత్న గురువారం మచిలీపట్నం పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలలో జిల్లా కలెక్టర్ నుంచి పురస్కారాలు అందుకున్నారు.

సమాజ సేవకు గుర్తింపు

చల్లపల్లి: రెండు దశాబ్దాలుగా విస్తృత సమాజ సేవ చేస్తున్న ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ – పురిటిగడ్డ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నుంచి పేదల పెన్నిధిగా ప్రశంసాపత్రం పొందారు. సామాజిక సేవా విభాగంలో ఈ అవార్డు అందజేశారు. చల్లపల్లి సీఐ బి.భీమేశ్వర రవికుమార్, చల్లపల్లి కానిస్టేబుల్ అత్తిలి జయకృష్ణ, విశ్రాంత ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

సెబ్ సిబ్బందికి అభినందన

కోనేరుసెంటర్: జిల్లాలో సారా నియంత్రణకు కృషి చేస్తున్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బందిని జిల్లా అధికారులు అభినందించారు. జిల్లా పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో గురువారం జరిగిన గణతంత్ర వేడుకలకు హాజరైన సెబ్ సీఐ రమేష్, ఎస్సై రవికి కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ జాషువా ప్రశంసాపత్రాలను అందజేశారు.

మోపిదేవిలో..

మోపిదేవి: మచిలీపట్నం పోలీస్ పేరేడ్‌గ్రౌండ్‌లో గురువారం జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా చేతుల మీదగా మోపిదేవి తహసీల్దార్ నవీన్ కుమార్ ఉత్తమ ప్రసంశా అవార్డు పత్రం అందుకున్నారు. ఇదే కార్యాలయంలో మోపిదేవి సచివాలయం -2 వీఆర్వో సీహెచ్ ఎస్ఎల్ఆర్ మూర్తి కూడా కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకున్నారు.

ఘణతంత్ర వేడుక

74వ గణతంత్ర దినోత్సవాన్ని స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తొలుత జాతీయ జెండాను కలెక్టర్ పిం.రంజిత్‌బాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. -సాక్షి, మచిలీపట్నం









స్కాలర్‌షిప్ అందజేత

చల్లపల్లి: పేద విద్యార్థులను, ప్రతిభావంతులను గుర్తించి గొర్రెపాటి విద్యా ట్రస్ట్ అందిస్తున్న సాయం ప్రశంసనీయమని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. గురువారం స్థానిక విజయా హైస్కూల్లో చల్లపల్లి, ఘంటసాల మండలాలు, పరిసర గ్రామాలకు చెందిన టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, బీటెక్, మెడిసిన్ విద్యార్థులు 124 మందికి గొర్రెపాటి వెంకట్రాయులు–ఉదయ భాస్కరమ్మ విద్యా ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.6,93,000 స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కరస్పాండెంట్ గొర్రెపాటి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, ట్రస్ట్ సభ్యులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఏఓ వేమూరి విశ్వేశ్వరరావు, మాలెంపాటి శ్రీనివాసరావు, ప్రభాకరరావు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్ అందజేస్తున్న సర్పంచ్ కృష్ణకుమారి

శేషవాహనంపై స్వామి ఊరేగింపు

మోపిదేవి: శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలతో రెండో రోజు ఉత్సవాలు ప్రారంభించారు. ఆలయ ప్రధానార్చకులు బుద్దు పవన్‌కుమార్‌శర్మ, వేదపండితులు ఫణికుమార్‌శర్మ బ్రహ్మత్వంలో ఉదయం సుప్రభాత సేవ, నిత్యహోమం, మధ్యాహ్నం శేషవాహనంపై ఉభయ దేవేరులతో స్వామిఊరేగింపు నిర్వహించారు.

1న సత్యదేవుని వ్రతాలు

కోడూరు: భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని విశ్వశాంతి యాగ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1వ తేదీన హంసలదీవిలో సామూహిక సత్యదేవుని వ్రతాలు నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు మోపిదేవి చక్రవర్తి గురువారం తెలిపారు. హంసలదీవి వేణుగోపాలుడి ఆలయ సన్నిధిలో 1,008మంది దంపతులతో ఈ వ్రతాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, టీటీడీ వేద పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్య అవధాని ఈ వ్రతాల్లో పాల్గొంటారని చక్రవర్తి తెలిపారు.